# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 454 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,మంగళవారం.02.09.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# ఆరోగ్యశ్రీ సేవలు రోగుల సేవకా ? ప్రైవేటు ఆసుపత్రుల మేతకా ?

ప్రభుత్వ ఆసుపత్రి కడుపు ఖాళీగా
ప్రైవేటు దావఖానాలు గల్లా నిండుగా
పేదల కన్నీరు తుడిచే పథకం, వ్యాపారుల
జేబు నింపే ధనార్జనం?
ఆరోగ్యశ్రీ పథకం మంచిదే
కానీ అమలే కష్టకరమా?
ప్రజా ధనంతో ప్రైవేటు ప్రగతి
ప్రభుత్వ ఆస్పత్రుల అధోగతి
ఒకప్పుడు పేదల రక్షకుడు
ఇప్పుడు ప్రైవేటు లాభకుడు
ప్రాథమిక కేంద్రాల్లో నిమ్మకునీరు
ప్రైవేటులో ఆస్పత్రిలో ధనార్జన కోసం
సిబ్బంది పెంచితే ప్రభుత్వ ఆసుపత్రి మెరుస్తుంది
డబ్బు పెడితే ప్రైవేటు ఆసుపత్రి పెరుగుతుంది!
పథకం మంచిది – విధానం చెడింది!
ఒకప్పుడు వైయస్ ప్రవేశపెట్టిన పథకం
ఇప్పుడు ప్రైవేట్ ఆసుపత్రుల వ్యాపారం
ప్రభుత్వ ఆసుపత్రుల పేదరికమే పేదల శాపమా?
పథకాల ఉద్దేశం పేదలకో
వాణిజ్య వ్యాపారులకో?
ప్రైవేటు ఆసుపత్రిలకు ధనం పెరుగుతుంది
పేదలకు వైద్యం అందక కన్నీరు కారుతుంది
పేదలకు ఉచిత వైద్యం పేరుతో కాలయాపన
ప్రైవేటు ఆసుపత్రులకు ధనార్జన
ప్రభుత్వ ఖజానా ధనం
ప్రైవేటు ఆసుపత్రులకు వరం
సామాన్య రోగుల కష్టాల కథ
ప్రైవేటు ఆస్పత్రుల కాసుల జమ
సదుపాయాలు లేని జిల్లా ఆసుపత్రులు
అనుమతులు పొందిన ప్రైవేటు ఆసుపత్రులు!
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు శూన్యం
ప్రైవేటు ఆసుపత్రులు లక్ష్మీ కటాక్షం
పేదలకు వైద్య మాయ
ప్రైవేటుకు ఆసుపత్రులకు కాసుల వాన
ఆరోగ్యశ్రీ దనం పంటగా
ప్రైవేటు వ్యాపారాల సేద్యమా?
వైద్య విధానంలో మార్పు రాకపోతే

ప్రభుత్వ ఆసుపత్రులపథకం పాడైపోతుందా?
ప్రభుత్వం ఆసుపత్రులపై కన్నెర్రగా
ప్రైవేటు ఆసుపత్రులపై కనికరంగా
పేదల పథకం – ధనికుల కాసుల వరం
సిబ్బంది కొరత– ప్రైవేటు ఆసుపత్రిలో కొరడ
ప్రభుత్వ ఆసుపత్రి పేరు గొప్పది
ప్రభుత్వాసుపత్రుల పనితీరు దిబ్బ
నిధులు ఉన్నా – నిబద్ధత లేదా?
పరికరాలు ఉన్నా వైద్యులు లేరు
వైద్యులు ఉన్నా పరికరాలు లేవు!
పథకం ఉద్దేశం పేదల కోసం
ప్రైవేటు ఆస్పత్రులు వ్యాపారం కోసం
ప్రభుత్వ వైద్యానికి బలహీనత
ప్రైవేటు విద్యానికే పెద్దపీట
ఆరోగ్యశ్రీ మారాలి– ప్రభుత్వ వైద్యం మెరుగవ్వాలి
ప్రజా ధనం ప్రజలకు చేరాలి
వైద్య వ్యాపారం అంతం కావాలి

**చుంచు కుమార్ ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు**



**నిబాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి ( సెప్టెంబరు 1):**
ఆరోగ్యశ్రీ పథకం – పేదల సేవకా? ప్రైవేటు ఆసుపత్రుల మేతకా?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం పేదల ఆరోగ్యానికి నిజమైన వరమైంది. ఆయన కాలంలో ఈ పథకం కేవలం పేరు కోసం కాకుండా, ప్రజలకు చేరేలా, ప్రతి రోగికి ఉపయోగపడేలా అమలైంది. రోగికి మాత్రమే కాకుండా బంధువుకు కూడా అన్నం, టిఫిన్, బస్సు చార్జీలు, మందులు వంటి సౌకర్యాలు ఇచ్చేవారు. మండల స్థాయి ఆరోగ్య కేంద్రాలకే ప్రత్యేక సిబ్బందిని నియమించి పర్యవేక్షణ చేసేవారు.

కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది.

ఆరోగ్యశ్రీ కింద రోగులకు ఇవ్వాల్సిన సేవలు కత్తిరించబడ్డాయి.

ప్రైవేటు ఆసుపత్రులు నిబంధనలు పాటించకపోయినా, ప్రభుత్వ నిధులు మాత్రం కోట్ల రూపాయలుగా పోతున్నాయి.

జిల్లా స్థాయిలో అధికారులు కూడా ఎలాంటి సదుపాయాలు లేకున్నా ప్రైవేట్ ఆసుపత్రులకు అనుమతులు ఇస్తున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్యశ్రీ అమలు నిమ్మకునీరు పోసినట్టే.

ప్రతి సంవత్సరం వెయ్యి కోట్లకు పైగా డబ్బులు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తున్నాయి. అదే డబ్బును ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి మళ్ళిస్తే
ఆధునిక పరికరాలు ఏర్పాటు అవుతాయి.
స్పెషలిస్ట్ వైద్యులను నియమించుకోవచ్చు.
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అభివృద్ధి చెందుతాయి.
పేదలకు పూర్తిగా ఉచితంగా వైద్యం అందుతుంది.
ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిస్థితి
పరికరాలు ఉన్నా వైద్యులు లేరు.
వైద్యులు ఉన్నా పరికరాలు లేవు.
రెండూ ఉన్నా నిర్లక్ష్యం ఎక్కువ.
ప్రైవేటు వైపు మొగ్గు చూపే వైద్యులను ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే
ఆరోగ్యశ్రీ సేవలకు కట్టుబడితే,
ప్రజా వైద్యం ప్రైవేటుపై ఆధారపడాల్సిన అవసరమే ఉండదు.

ప్రధాన ప్రశ్నలు:
ప్రజా ధనాన్ని ప్రైవేటు ఆసుపత్రుల మేతగా ఎందుకు మార్చాలి?
అదే నిధులను వైద్య కళాశాల అనుబంధ ఆసుపత్రులకు ఇస్తే,
విద్యార్థులకు శిక్షణతో పాటు ప్రజలకు సేవలు మెరుగుపడవు కదా?
ఆరోగ్యశ్రీ పేరుతో ప్రైవేటు వ్యాపారానికి లాభాలు ఎందుకు కల్పించాలి?
ఆరోగ్యశ్రీ పథకం మంచిదే. కానీ దాని అమలు విధానం లోపభూయిష్టం.
ప్రజా ధనాన్ని ప్రైవేటుపరం చేయడం కాకుండా, ప్రభుత్వ ఆసుపత్రులకు మళ్ళిస్తే
– పేదలకు మెరుగైన వైద్యం, ఆసుపత్రులకు అభివృద్ధి, రాష్ట్రానికి గౌరవం వస్తాయి.












## తమ ఆస్తిని ప్రజలకు ఇస్తున్నట్లు ప్రకటించిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి భార్య విజయలక్ష్మి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1**

వారసత్వంగా వచ్చిన ఆస్తి, నాలుగున్నర ఎకరాల భూమిని ప్రజా– యువజన అవసరాల కోసం ఇవ్వడం చాలా ఆదర్శవంతమైన పని.బ్రతికి ఉన్నప్పుడు ప్రజల కోసం పనిచేశారు,చనిపోయిన తర్వాత తన దేహాన్ని వైద్య విద్యార్థుల కోసం ఇచ్చారు. ఇప్పుడు తనకు ఉన్నటువంటి ఆస్తిని కూడా ప్రజల కోసం ఇచ్చారు. బహుశా ఇది కేవలం కమ్యూనిస్టు పార్టీ నాయకులకి సాధ్యమవుతుంది. నేటి యువతరానికి ఒక స్ఫూర్తి, ఆదర్శం.

## నా పెళ్లి సినిమా స్టైల్‌లో జరిగిందినా భార్య ఢిల్లీలో చదువుకుంది, నేను ప్రభుత్వ బడిలో చదువుకున్నా

**సీఎం రేవంత్ ఆసక్తికర ప్రేమకథ**
**తనది పెద్దలు కుదిర్చిన ప్రేమ వివాహమన్న రేవంత్**
**భార్య గీతతో నాగార్జున సాగర్‌లో పరిచయమైందని వెల్లడి**
**జీవితంలో ఒక్కసారి కూడా సిగరెట్ తాగలేదన్న సీఎం**
**రాహుల్ గాంధీ నుంచి ఫిట్‌నెస్ సలహాలు తీసుకుంటానని వ్యాఖ్య**
**ఖాళీ సమయాల్లో మనవడితోనే గడుపుతానన్న రేవంత్**

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1 రాజకీయాల్లో తనదైన దూకుడుతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వ్యక్తిగత జీవితంలోని కొన్ని మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. తన ప్రేమ, వివాహం అచ్చం సినిమా కథలా జరిగిందంటూ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. తనది పెద్దలు అంగీకరించిన ప్రేమ వివాహమని, మొదట తాను ప్రేమలో పడిన తర్వాత అది పెద్దల ఆశీస్సులతో పెళ్లిగా మారిందని ఆయన గుర్తుచేసుకున్నారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయనీ విషయాన్ని వెల్లడించారు.

తన భార్య గీతతో తొలి పరిచయం ఊహించని రీతిలో జరిగిందని రేవంత్ రెడ్డి వివరించారు. "ఒకసారి విజయవాడలో అటల్ బిహారీ వాజ్‌పేయి గారి సభ జరిగింది. ఆ సభకు హైదరాబాద్ నుంచి కొందరితో కలిసి వెళ్లాను. తిరిగి వస్తున్నప్పుడు నాగార్జున సాగర్‌లో ఆగాం. అదే సమయంలో గీత తన కుటుంబంతో అక్కడికి వచ్చారు. అక్కడే మా ఇద్దరి మధ్య పరిచయం




ఏర్పడింది" అని ఆయన తెలిపారు. ఆ పరిచయమే క్రమంగా ప్రేమగా మారి, చివరికి పెళ్లికి దారితీసిందని చెప్పారు. తన భార్య ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక లేడీ శ్రీరాం కాలేజీలో చదివితే, తాను తెలంగాణలోని ఒక ప్రభుత్వ బడిలో చదువుకున్నానని గుర్తుచేసుకున్నారు.

తన వ్యక్తిగత అలవాట్ల గురించి మాట్లాడుతూ జీవితంలో ఇప్పటివరకు ఒక్కసారి కూడా సిగరెట్ తాగలేదని, అదే తన సంకల్ప బలానికి నిదర్శనమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మొదట్లో తనకు టీ తాగే అలవాటు కూడా ఉండేది కాదని, విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనే సమయంలో హైదరాబాద్‌లో ఆ అలవాటు మొదలైందని చెప్పారు. తాను ఫుట్‌బాల్ ఆటగాడినని, సమయం దొరికినప్పుడల్లా రాహుల్ గాంధీ నుంచి ఫిట్‌నెస్‌కు సంబంధించిన సలహాలు, సూచనలు తీసుకుంటానని ఆయన తెలిపారు. రాజకీయాలతో ఎంత బిజీగా ఉన్నా, కాస్త సమయం దొరికితే తన మనవడితో ఆడుకుంటూ గడపడమే తనకు అత్యంత ఇష్టమని రేవంత్ రెడ్డి చివరగా పేర్కొన్నారు.

## ప్రతిపక్ష నాయకులకు తమదైన శైలిలో సమాధానాలు ఇచ్చిన మంత్రి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1**

సోనియా గాంధీని బలిదేవత అని అన్న వీడియోలు కూడా ఉన్నాయి. అవన్నీ ఇప్పుడు వద్దు, సమయం లేదు. కాళేశ్వరం లో కెసిఆర్ పాత్ర ఏందో అసెంబ్లీకి వచ్చి చెప్పాలి... పదేళ్లుగా మీరు నానబెట్టిన ప్రాజెక్టులన్ని మేము పూర్తి చేస్తున్నాము... మీ నాయకుడిని అసెంబ్లీకి రమ్మని చెప్పండి మీ ద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను... ఇంతమంది సభ్యులు ఉండి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాకపోవడం నిజంగా హేలనియం.ప్రధాన ప్రతిపక్షం ఫామ్ హౌస్ లో నిద్రపోతుంది.కెసిఆర్ సభకు రాకుండా ప్రజలను అవమాన పరుస్తున్నాడు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

## తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీ ఆమోదం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలన రేపిన బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఎట్టకేలకు అసెంబ్లీ అమోదం తెలిపింది. పంచాయతీల్లో రిజర్వేషన్‌పై గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తూ..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిచింది.మంత్రి సీతక్క అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఆమోదముద్ర వేసింది.బీసీ బిల్లుతో పాటు పంచాయతీరాజ్ యాక్ట్ 285%ూ%ను సవరణ బిల్లు,మున్సిపల్ చట్ట సవరణ బిల్లులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ నేతృత్వంలో ఆమోదం పొందాయి...

# ఉపాధి పనుల్లో అవకతవకలపై ఫిర్యాదు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మండలం ఖానాపూర్ గ్రామంలో ఉపాధిహామీ పనుల్లో అవకతవకలు జరిగాయని సోమవారం నారాయణపేట కలెక్టరేట్ ముందు కూలీలు ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్కు కలిసి ఫిర్యాదు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ కూలీలకు కూలీ డబ్బులు సక్రమంగా చెల్లించడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని, ఇకపై సమయానికి డబ్బులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు.

# తపస్ ఆధ్వర్యంలో మన పాఠశాల.మన ఆత్మగౌరవం.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం ఉప్పరపల్లి గ్రామం జాతీయ స్థాయిలో ఏ.బి.ఆర్ ఎస్.యం పిలుపు మేరకు దాని అనుబంధ సంస్థ తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం తపస్ ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల ప్రార్థన సమయంలో మన పాఠశాల మన ఆత్మగౌరవం.ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఇట్టి ప్రతిజ్ఞ అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల పట్ల వహించాల్సిన బాధ్యతలను గుర్తు చేశారు. పాఠశాలలను ఆదర్శవంతంగా తయారు చేయడంలో అందరం కృషి చేయాలని తపస్ మక్తల్ మండల శాఖ అధ్యక్ష ,కార్యదర్శులురవీందర్, రాకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు...నాగార్జున మండల అధ్యక్షులునర్సిరెడ్డి, మండల బాధ్యులు వెంకట్ రాములు,ప్రహ్లాద్,ఆంజనేయులు, అనిల్ రెడ్డి ,శివరాజ్, మదన్,రాములు, గోవర్ధన్,జగదీష్, రాజాంజనేయులు,రవీందర్,రామాంజనేయులు, ప్రవర్ధన్, శివకుమార్,రమేష్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కొన్నిదేశాలు ఉగ్రవాదానికి బహిరంగంగా మద్దతిచ్చాయి పాకిస్థాన్ వైఖరిని ఎండగట్టిన మోదీ



ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1

పాక్ ప్రధాని షెహబాజ్ సమక్షంలోనే ఆ దేశ వైఖరిని తప్పుబట్టిన మోదీ చైనాలోని తియాంజిన్ లో జరుగుతున్న ఎస్‌సీవో వేదికగా పాకిస్థాన్ వైఖరిని ఎండగట్టారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొన్ని దేశాలు ఉగ్రవాదానికి బహిరంగంగా మద్దతిచ్చాయని దుయ్యబట్టారు పాక్ ప్రధాని షెహబాజ్ సమక్షంలోనే ఆ దేశ వైఖరిని తప్పుబట్టారు మోదీ ఉగ్రవాదం శాంతికి ముప్పుగా పరిణమించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు ఉగ్రవాద సమస్యతో భారత్ నాలుగు దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతోందని తెలిపారు ఏ దేశానికైనా భద్రత, శాంతి, స్థిరత్వం అనేవి అభివృద్ధికి పునాదులని మోదీ పేర్కొన్నారు ఉగ్రవాదంతో ఏ దేశం, ఏ సమాజం, ఏ పౌరుడూ సురక్షితంగా ఉండలేరు ఉగ్రవాదం, వేర్పాటువాదం, తీవ్రవాదం పెద్ద సవాళ్లుగా మారాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు ఉగ్రవాదం ఒక దేశ భద్రతకు మాత్రమే సవాలు కాదని, మానవాళి మొత్తానికీ ఉగ్రవాదం ఉమ్మడి సవాలని అన్నారు ఉగ్రవాదంతో ఏ దేశం, ఏ సమాజం, ఏ పౌరుడికి సురక్షితం కాదని అందుకే ఉగ్రవాదంపై పోరులో దేశాలన్నీ ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు అల్‌ఖైదా, అనుబంధ సంస్థలతో పోరులో భారత్ చొరవ చూపిందని, ఉగ్రవాదులకు ఆర్థిక సహకారానికి వ్యతిరేకంగా భారత్ గళం వినిపించిందన్నారు ఉగ్రవాద ఆర్థిక సహకారానికి వ్యతిరేక పోరులో ప్రపంచ దేశాల మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు ఎస్‌సీవో సభ్య దేశాల మధ్య మరింత సహకారం అవసరం అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణల కోసం ఎస్‌సీవో సభ్య దేశాల మధ్య మరింత సహకారం అవసరమని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు అనుసంధాన ప్రక్రియలో దేశాల సౌరభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలన్నదే తమ విధానమని స్పష్టం చేశారు చైనా చేపడుతున్న బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్‌ను ఉద్దేశించి మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సు అధికారికంగా ప్రారంభం అంతకుముందు చైనాలోని తియాన్‌జిన్ వేదికగా జరుగుతున్న 25వ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సు అధికారికంగా ప్రారంభమైంది చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధ్యక్షతన జరుగుతున్న ఈ సదస్సుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా వివిధ దేశాధినేతలు హాజరయ్యారు ఈ సందర్భంగా సదస్సు ప్రారంభ సమయంలో పుతిన్‌ను ప్రధాని మోదీ ఆత్మీయంగా పలకించారు షేక్‌హ్యాండ్ ఇచ్చి ఆలింగనం చేసుకున్నారు పుతిన్‌ను కలవడం ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటుందని తెలిపారు

# డీజే లకు స్వస్తి పలికి, సాంప్రదాయ పద్ధతిలో పండుగలు జరుపుకోవాలి: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లాలో డీజే లకు స్వస్తి పలికి, సాంప్రదాయ పద్ధతిలో తమ పండగలు జరుపుకోవాలని ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ మరియు ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని నారాయణపేట జిల్లా పరిధిలో డీజేలను నిషేధించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. డీజే వలన శబ్ద కాలుష్యం పెరిగి చిన్న పిల్లలు విద్యార్థులు, వృద్ధులు, రోగులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మరియు హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు ఉన్నందున, అలాగే డీజే సంస్కృతి యువతలో తప్పుదారి పట్టించే పరిస్థితులను సృష్టిస్తుందని అందువల్ల డి జేల వినియోగాన్ని పూర్తిగా జిల్లాలో నిషేధించడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండగల సందర్భంగా జిల్లా పరిధిలో పలుమార్లు హిందూ ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశాలు ఏర్పాటు చేసి డీజేలు నిషేధించడమైనదని తెలిపి, ఆర్డిఓ ఆర్డర్ కాపీ అందరికీ ఇచ్చిన కొందరు కావాలని డీజే లను పెట్టినందున జిల్లా పరిధిలో నారాయణపేట టౌన్ - 02, రూరల్ పోలీస్ స్టేషన్లో-03, దామరగిద్దలో - 02, మద్దూర్ లో - 01 మొత్తం 08 డీజే లను సీజ్ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుండి నారాయణపేట జిల్లాకు డిజెలు రాకుండా మొత్తం ఐదు బోర్డర్ చెక్పోస్టను ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా డీజే లు పెడితే వాటిని సీజ్ చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారికి డీజేలను చూపించి నాలుగు బాక్సుల కొద్దీ ఎక్కువ సౌండ్ బాక్స్ లు ఉన్న వాటిని సీజ్ చేస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేస్తూ డీజె ల సంస్కృతికి స్వస్తి చెప్పి మన సాంప్రదాయ పద్ధతిలో పండుగలు జరుపుకుందాం అని కోలాటం, బ్యాండ్, డప్పు వాయిద్యాలతో ఉత్సవాలను శాంతి యుతంగా నిర్వహించుకోవాలని డీజెలను విడనాడి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

# మోదీతో జెలెన్‌స్కీ టెలిఫోన్ సంభాషణ పుతిన్ తో భేటీకి ముందు కీలక విన్నపం

ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

ఉక్రెయిన్‌లోని తాజా పరిణామాలపై ఇరు నేతల మధ్య చర్చలు

తక్షణమే కాల్పుల విరమణ జరిగేలా చూడాలని విజ్ఞప్తి

ఎస్‌సీవో సదస్సులో రష్యాకు గట్టి సంకేతం పంపాలని కోరిన జెలెన్‌స్కీ

శాంతి స్థాపన ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని మోదీ హామీ




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1

ఉక్రెయిన్‌లో శాంతిని నెలకొల్పేందుకు భారత్ తన వంతు పాత్ర పోషించాలని ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కోరారు. తక్షణమే కాల్పుల విరమణ జరిగేలా చూడాలని, షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో రష్యాకు గట్టి సంకేతాలు పంపాలని ఆయన ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ఈరోజు ఇరువురు నేతలు ఫోన్‌లో సంభాషించారు. నెల రోజుల వ్యవధిలో మోదీ, జెలెన్‌స్కీ మాట్లాడుకోవడం ఇది రెండోసారి కావడం గమనార్హం. ఈ సంభాషణ సందర్భంగా, ఉక్రెయిన్‌లోని తాజా పరిస్థితులు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇతర యూరప్ నేతలతో తాను జరిపిన చర్చల వివరాలను జెలెన్‌స్కీ ప్రధానికి వివరించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) ఒక ప్రకటనలో తెలిపింది. దీనిపై స్పందించిన ప్రధాని మోదీ, ఈ సంక్షోభానికి శాంతియుత పరిష్కారమే సరైన మార్గమని భారత్ స్థిరంగా విశ్వసిస్తోందని పునరుద్ఘాటించారు. శాంతిని నెలకొల్పేందుకు చేసే అన్ని ప్రయత్నాలకు తమ మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై కూడా నేతలు చర్చించుకున్నారు. ఈ సంభాషణ అనంతరం జెలెన్‌స్కీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. “మా నగరాలపై నిరంతరం దాడులు జరుగుతున్నప్పుడు శాంతి గురించి అర్థవంతంగా మాట్లాడటం అసాధ్యం. తక్షణమే కాల్పుల విరమణ జరగాలి. ఈ యుద్ధానికి ముగింపు ఇక్కడి నుంచే ప్రారంభం కావాలి” అని ఆయన పేర్కొన్నారు. ఎస్‌సీవో సదస్సులో భారత్ ఈ విషయాన్ని రష్యా, ఇతర దేశాల దృష్టికి తీసుకెళ్లి సరైన సంకేతాలు పంపగలదని తాము ఆశిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ప్రధాని మోదీని వ్యక్తిగతంగా కలుస్తానని ఆశిస్తున్నట్లు కూడా ఆయన వెల్లడించార. ప్రస్తుతం ప్రధాని మోదీ ఎస్‌సీవో సదస్సు కోసం చైనాలోని టియాంజిన్‌లో పర్యటిస్తున్నారు. ఈ సదస్సు వేదికగా ఆయన రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ఈ భేటీకి ముందు జెలెన్‌స్కీ ఫోన్ చేసి ఈ విజ్ఞప్తి చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# అర్హులందరికీ పింఛన్లు ప్రభుత్వం అందిస్తుంది ఎమ్మెల్యే అమిలినేని



అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1

అనంతపురం జిల్లా కంబదూరు మండలం కురాకులపల్లి గ్రామంలో ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పింఛన్లను స్థానిక టీడీపీ నాయకులతో కలసి స్వయంగా ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

# టిఆర్ఎస్ హయాంతో పోలిస్తే.. ప్రస్తుత కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువ యూరియా పంపిణీ

## గణాంకాలతో సహా వెల్లడించిన కాంగ్రెస్ నేతలు..



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0 అంబేద్కర్ సాక్షిగా చర్చకు సిద్ధమని సవాల్.. తెలంగాణ రాష్ట్ర మక్తల్ నియోజకవర్గ తొలి కాంగ్రెస్ ఎమ్మెల్యే అని చెప్పుకోవాలి.. గత అసెంబ్లీ ఎన్నికల్లో 17 వేల ఓట్ల తేడాతో ఓడించిన రాజకీయ ధురంధరుడు వాకిటి శ్రీహరి... తెలంగాణ రాష్ట్రంలోని మక్తల్ నియోజకవర్గం లో యూరియా పంపిణీ పై రైతులను అనవసరంగా గందరగోళానికి గురి చేస్తున్నారని, గత బిఆర్ఎస్ హయాంతో పోలిస్తే...ప్రస్తుత కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువ మొత్తంలో యూరియా పంపిణీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, సీనియర్ నాయకులు కట్ట సురేష్ గుప్తా, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ రవికుమార్ తెలిపారు. టిఆర్ఎస్ హయాంలో యూరియా పంపిణీ, ప్రస్తుత కాంగ్రెస్ హయాంలో ఏరియా పంపిణీ పై గణాంకాలతో సహా మీడియాకు విడుదల చేశారు.

2021 వ సంవత్సరంలో టిఆర్ఎస్ హయాంలో నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు 12,532 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయగా, 2022వ సంవత్సరంలో టిఆర్ఎస్ సమయంలో రైతులకు 14,638 మెట్రిక్ టన్నుల యూరియాను సప్లై చేశారు. 2023లో 16,324 మెట్రిక్ టన్నుల యూరియా అందించారు.

ఇక కాంగ్రెస్ హయాంలో 2024 సంవత్సరంలో రైతులకు 16457

మెట్రిక్ టన్నుల యూరియా అందించగా, తాజాగా 2025 వ సంవత్సరంలో నియోజవర్గం మొత్తం రైతులకు ఇప్పటి వరకే 15,056ళమెట్రిక్ టన్నుల యూరియా ఆగస్టు నెల వరకు

అందించామని, సెప్టెంబర్ నెలలో ఇంకా యూరియా అందిస్తామని,

యూరియా పంపిణీ కొనసాగుతున్నట్లు తెలిపారు.

యూరియా పంపిణీ తో పాటు రైతులకు సంబంధించిన అన్ని విషయాలపై అంబేద్కర్ సాక్షిగా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. గత పది ఏళ్ల బిఆర్ఎస్ హయాంలో ఒకే విడతలో రైతులకు రుణమాఫీ అందించారా అని ప్రశ్నించారు. రైతుబంధు పేరుతో రైతులకు అదనంగా వచ్చే సబ్సిడీలకు పూర్తిగా ఎగనామం పెట్టారని అన్నారు. దళితులకు మూడెకరాలు ఇస్తామన్న హామీ ఎక్కడ పోయిందని, గత పది ఏళ్లలో ఒక డబుల్ బెడ్ రూమ్ సైతం నియోజవర్గంలో కట్టలేకపోయారని అన్నారు. ఎంతమంది బీసీలకు బీసీ బందు, దళితులకు దళిత బంధు ఇచ్చారో లెక్కలు చెప్పాలని ప్రశ్నించారు.

గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ హయాంలో దుబ్బాకలో యూరియా కోసం క్యూలో నిలబడి ఉన్న రైతు గుండెపోటుతో మరణిస్తే... అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి.. చనిపోయినరైతును.. సినిమా టికెట్ల కోసం క్యూ నిలబడి గుండెపోటుతో మరణించిన వారితో పోల్చారని, ఇంతకంటే దారుణం మరొకటి ఉండదని అన్నారు.

మక్తల్ నియోజక వర్గంలో స్థానికుడు, బీసీ బిడ్డ ఆయన వాకిటి శ్రీహరి స్థానిక ప్రజల అండదండలతో తొలిసారి ఎమ్మెల్యే అయినా అధిష్టానం ఆశీస్సులతో మంత్రి పదవి సాధించారని, వాకిటి శ్రీహరి చొరవతోనే 150 పడకల ఆసుపత్రి పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయని, కావాలంటే వెళ్లి చూసుకోవచ్చని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన కొద్ది రోజుల్లోనే సంగంబండ బండరాయిని పగలగొట్టి... కొన్ని గ్రామాలకు సాగునీరు అందించిన ఘనత వాకిటి శ్రీహరిదే అన్నారు. కిడ్నీ రోగులకు డయాలసిస్ సెంటర్ లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో డయాలసిస్ సెంటర్ ను పట్టుబట్టి ఏర్పాటు చేయించిన ఘనత వాకిటి శ్రీహరిదేనని తెలిపారు.

నియోజవర్గ అభివృద్ధిలో ఎవరు సలహాలు సూచనలు ఇచ్చినా స్వీకరిస్తామని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారని, అయితే ప్రతి అంశంలోనూ అభివృద్ధికి అడ్డుపడుతూ మంత్రిపై లేనిపోని విమర్శలు చేస్తే చూస్తూ సహించేది లేదని హెచ్చరించారు. యూరియా విషయంలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత ఉన్నా... కేవలం మంత్రి గారిని విమర్శిస్తున్నారని, బిజెపి ఎంపీ అయిన మీ అక్క డీకే అరుణ ని ఎందుకు విమర్శించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి యూరియా అవసరానికి తగినట్లు సప్లై చేయాలని కోరినా కేంద్రం ఆలస్యం చేస్తోందని, అయినా కూడా రైతులకు అవసరానికి తగినతంగా యూరియా అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర మక్తల్ నియోజకవర్గ తొలి కాంగ్రెస్ ఎమ్మెల్యే గా మీరు గెలిచారని, కాంగ్రెస్ గుర్తుపైనే ఆరోజు కాంగ్రెస్ శ్రేణులు అందరూ సహకరిస్తేనే ఎమ్మెల్యే అయ్యారని, తెలంగాణ రాష్ట్ర మక్తల్ నియోజకవర్గ తొలి కాంగ్రెస్ ఎమ్మెల్యే అని చెప్పుకోవాలని సూచించారు. 2004లో సైతం స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి ని కాంగ్రెస్ గుర్తుపైనే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గెలిపించుకున్నామని, ఆ తర్వాత ఉప ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ గుర్తుతోనే కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అండదండలతో గెలిచిన సంగతి మరువవద్దని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో బీసీ వర్గాల ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరి 17 ఓట్ల తేడాతో మిమ్మల్ని ఓడించారని మరోసారి గుర్తు చేశారు. అభివృద్ధికి సహకరిస్తే తప్పకుండా సలహాలు సూచనలు స్వీకరిస్తామని, లేనిపోని ఆరోపణలతో మంత్రి వాకిటి శ్రీహరి పై విమర్శలు చేస్తామంటే కార్యకర్తలు ఎవరు చూస్తూ ఊరుకోరని, దయచేసి మీకంటే చిన్నస్థాయి అయిన కార్యకర్తలతో అనిపించుకోవద్దని వేడుకున్నారు.

కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాసులు, ఫయాజ్, పారేవుల విష్ణు, నూరుద్దీన్, మందుల నరేందర్ ,కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, ఓబులేష్, కావాలి రాజేందర్ , వల్లంపల్లి లక్ష్మణ్, కావలి తాయప్ప, టీవీ9 వెంకటేష్, బోయ నరసింహ, కల్లూరి గోవర్ధన్, వాకిటి భాస్కర్, సాదిక్, మెకానిక్ రాము , పీర్ పాషా, కొత్త గార్లపల్లి అశోక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్, సంతోష్ వల్లే కేసీఆర్‌పై మరకలు కవిత

హైదరాబాద్ నివాస్ న్యూస్

సెప్టెంబర్ 1 కేసీఆర్ కుమార్తె కవిత మరోసారి బీఆర్ఎస్ పార్టీలో అణుబాంబు వేశారు. కేసీఆర్ పై సీబీఐ విచారణకు ఆదేశించిన అంశంలో కడుపు రగిలిపోతోందని మీడియా ముందుకు వచ్చిన ఆమె ..కేసీఆర్ పై మరకలు పడటానికి హరీష్ రావు, సంతోష్ రావే కారణం అని నేరుగా ఆరోపణలు చేశారు. వారిద్దదరూ తీవ్రమైన అవినీతికి పాల్పడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. కేసీఆర్ కు డబ్బు యావ లేదని.. కానీ హరీష్ , సంతోష్ లు మాత్రం భారీగా అవినీతికి పాల్పడ్డారన్నారు. అందుకే హరీష్ రావును గతంలో కేసీఆర్ నీటి పారుదల మంత్రిగా తొలగించారని కూడా కవిత గుర్తు చేసుకున్నారు.

తన తండ్రిపై సీబీఐ కేసు నమోదు చేస్తే.. కేసీఆర్ పరువుపోతే తనకు ఆవేదన ఉండదా అని కవిత కంటతడి పెట్టుకున్నారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. తాను ఇవాళ ఇలా మాట్లాడుతూంటే తన వెనుక ఎవరో ఉన్నారని ఆరోపిస్తారని నిజానికి వారే



రేవంత్ రెడ్డితో కలిసి తన తండ్రిపై కుట్ర చేస్తున్నారన్నట్లుగా మాట్లాడారు. కవిత అమెరికా నుంచి వచ్చిన తర్వాత తెలంగాణ జాగృతి సభ్యులతో సమావేశం అయ్యారు. హరీష్ రావు,సంతోష్‌రావువ్యక్తిగత స్వార్థం కోసమే అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు. ఇద్దరు అధికారులు వందలకోట్లతో పట్టుబడ్డారని వారి వెనుక ఎవరున్నారో తేల్చాలన్నారు.అవినీతి ఆనకొండలమధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ పై సీబీఐ కేసులు పెట్టే అంత పరిస్థితి వచ్చాక..పార్టీ ఉంటే ఎంత..పోతేఎంత అని ప్రశ్నించారు.ఈ కేసులో కేసీఆర్ కడిగిన ముత్యంలాబయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో కవిత వ్యాఖ్యలు బీఆర్ఎస్‌పార్టీలోపెను సంచలనానికి కారణంఅయ్యే అవకాశాలు ఉన్నాయి.

# స్వర్ణాంధ్రప్రదేశ్ స్థాపన దిశగా చంద్రబాబు నాయుడు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

సెప్టెంబర్ 1 స్వర్ణాంధ్రప్రదేశ్ స్థాపన దిశగా నాడు 1999 జనవరి 26న విజన్-2020కి రూపకల్పన చేశారు. దీని ఫలితాలు నేడు చూస్తున్నాం. ఆ స్ఫూర్తితోనే నేడు స్వర్ణాంధ్ర - 2047 విజన్ అమలు చేస్తూ, పరిపాలన సాగిస్తున్నారు.



# పోలవరం నియోజకవర్గంలో 750 కొత్త పెన్షన్లు మొత్తం 43,999 మందికి లబ్ధి.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1**

బుట్టాయిగూడెం/జీలుగుమిల్లి: పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. సోమవారం బుట్టాయిగూడెం క్యాంపు కార్యాలయంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ సొమ్ము అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %–% "కూటమి ప్రభుత్వం అధిక సంఖ్యలో అర్హులైన వారికి పెన్షన్లు అందేలా కృషి చేస్తోంది. పేదల ముఖాల్లో చిరునవ్వులు పూయించడం మాకెప్పుడూ ఆనందాన్నిస్తుంది. ఈ క్రమంలో పోలవరం నియోజకవర్గంలో నూతనంగా 750 పెన్షన్లు మంజూరు అయ్యాయి. దీంతో మొత్తం 43,999 మంది లబ్ధిదారులు ప్రతినెలా పెన్షన్ పొందుతున్నారు" అని తెలిపారు. ప్రజల సంక్షేమమే తాము చేపట్టిన ప్రతి పథకానికి మూలం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. స్థానికులు పెన్షన్ల సంఖ్య పెరగడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# కేసీఆర్, హరీష్ రావుకు శిక్ష పడాలి సీఎం రేవంత్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1**

తెలంగాణ ప్రజలపై కేసీఆర్ రూ.1.30 లక్షల కోట్ల అప్పు మోపారని సీఎం రేవంత్ ఆరోపించారు. కేసీఆర్, హరీష్ రావు ప్రజాధనాన్ని లూటీ చేశారని, వారిని శిక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. 103 ఏళ్ల పోచారం ప్రాజెక్టు పటిష్టంగా ఉన్నా, లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలిపోయిందని ఎద్దేవా చేశారు.

# ఎమ్మెల్సీ కవిత మరికొన్ని కీలక వ్యాఖ్యలు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1**

కేసీఆర్ పైనే విచారణ చేసే పరిస్థితి వచ్చిన తర్వాత తొక్కలో పార్టీ ఉంటే ఎంత లేకుంటే ఎంత. నేను ఇలా మాట్లాడితే స్థానిక సంస్థల ఎన్నికల్లో నష్టం జరగొచ్చు. నష్టం జరిగినా సరే నేను ఇలానే మాట్లాడుతా. మొదటిసారి పార్టీకి, కేసీఆర్‌కు నష్టం చేస్తున్నవారి పేర్లు బయటపెడుతున్నా. హరీష్ రావు, సంతోష్ రావుల పాత్రపై దర్యాప్తు జరగాలి. మా నాన్నను ఆగం చేసిందే వారు. దేవుడి లాంటి మా నాన్నపై సిబిఐ విచారణ ఎలా చేస్తారా.? తిండి మీద కూడా ఆయన దృష్టి ఉండదు. నా పెళ్లి సమయంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు పడటం చూశాను. అలాంటి నా నాన్నపై విచారణ చేయిస్తారా.. పార్టీ ఎందుకు స్పందించదు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు గుడ్ న్యూస్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వారి ఆరోగ్యాలకు భరోసా ఇచ్చేందుకు రేవంత్ సర్కార్.. సెప్టెంబర్ 1 (సోమవారం) నుంచి రాగిజావ పథకం మళ్లీ ప్రారంభించనుంది. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి ఆరోగ్యానికి తోడు న్యూట్రిషన్ కూడా పొందేలా ఈ పథకాన్ని సిద్ధం చేశారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పిల్లలకు వారానికి మూడు రోజులు రాగిజావ అందించనున్నారు.

# మర్చిపోయి 5 తులాల బంగారు గొలుసుతో వినాయకుడి నిమజ్జనం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1**

వెతికి ఇచ్చిన మున్సిపల్ సిబ్బంది. ఈ ఆసక్తికర ఘటన శనివారం తుర్కయంజాల్లోని మాసబ్ చెరువు వద్ద చోటుచేసుకుంది. వనస్థలిపురం, హస్తినాపురంలోని హెూం ప్రసాద్ అపార్టుమెంట్లో నివసించే గిరిజ, ఆమె కుటుంబ సభ్యులు వినాయక చవితి సందర్భంగా తమ ఇంట్లో గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. స్వామివారికి తమ ఇంట్లోని 5 తులాల బంగారు గొలుసును అలంకరించి మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిన్న కుటుంబ సభ్యులంతా కలిసి ఆ విగ్రహాన్ని తుర్కయంజాల్ మాసబ్ చెరువులో నిమజ్జనం చేశారు. నిమజ్జనం పూర్తి చేసుకుని చెరువు కట్టపైకి వచ్చిన తర్వాత కుటుంబంలోని ఒకరికి విగ్రహం మెడలోని బంగారు గొలుసు విషయం గుర్తుకువచ్చింది. దీంతో వారంతా ఒక్కసారిగా కంగారు పడిపోయారు. వెంటనే తేరుకుని అక్కడే ఉన్న తుర్కయంజాల్ మునిసిపాలిటీ సిబ్బందికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. వెంటనే స్పందించిన మున్సిపల్ సిబ్బంది ఎక్స్‌వేటర్ను తీసుకొచ్చి చెరువులో మునిగిపోయిన విగ్రహాన్ని జాగ్రత్తగా బయటకు తీశారు. విగ్రహం మెడలో ఉన్న గొలుసును సురక్షితంగా బాధిత కుటుంబానికి అందజేశారు. బంగారం తిరిగి చేతికి అందడంతో గణేష దయ అంటూ సంతోషించారు.

# ఈనెల 22 నుంచి తెలంగాణలో బతుకమ్మ వేడుకలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1**

ఈనెల 27న ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ కార్నివాల్... ఈనెల 28న 10 వేల మందితో బతుకమ్మ సంబరాలు.. 29న పీపుల్స్ ప్లాజా దగ్గర బతుకమ్మ పోటీలు–జూపల్లి... ఈనెల 30న బతుకమ్మ పరేడ్.. ప్రపంచదృష్టిని ఆకర్షించేలా రాష్ట్రంలో బతుకమ్మ వేడుకలు–జూపల్లి

# జ్వరాలు వచ్చి చేతికి ఇంజెక్షన్స్ పెట్టుకొని యూరియా కోసం ఇలా ఇంకా ఎన్ని రోజులు తిరగాలి?




**తిమ్మాజీపేట మండలం నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1**

ఎండల కూర్చున్న రైతుకు తెలుస్తది విలువ ఏసీల కూసున్న రేవంత్ రెడ్డికి ఏం తెలుస్తది విలువ వీడియో తీసుకోండి భయం ఏం లేదు రేవంత్ రెడ్డి వచ్చినా మాట్లాడుతాం అంటున్న తిమ్మాజిపేట మండల మహిళా రైతు..

# ఆ చిన్నారులను గ్వాటెమాలాకు పంపొద్దు

వాషింగ్టన్ : గ్వాటెమాలా చిన్నారులను స్వదేశానికి పంపేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అమెరికా న్యాయమూర్తి తాత్కాలికంగా అడ్డుకున్నారు. చిన్నారులను విమానాలలోకి ఎక్కించి గ్వాటెమాలాకు పంపుతున్నారంటూ వచ్చిన వార్తలపై స్పందించిన జిల్లా కోర్టు న్యాయమూర్తి స్పార్కిల్ సూక్‌నానా ఆ ప్రయత్నాలకు అడ్డుకట్ట వేస్తూ ఆదివారం ఆదేశాలు జారీ చేశారు.

ఒంటరిగానే అమెరికాకు వచ్చిన ఈ పిల్లలు ప్రభుత్వ కస్టడీలో కాలం గడుపుతున్నారు. వీరిని గ్వాటెమాలాకు తిప్పిపంపితే వేధింపులకు గురవుతారని న్యాయవాదులు తెలిపారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై సీబీఐ విచారణ.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన

**కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై సీబీఐ విచారణ.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన**
**పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఈ నిర్ణయం**
**ఎన్‌డీఎస్ఏ, కాగ్ రిపోర్టులను కూడా పరిగణనలోకి తీసుకున్న సర్కార్**
**గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నివేదికల్లో తీవ్ర ఆరోపణలు**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1**




తెలంగాణ రాజకీయాల్లో అత్యంత కీలకంగా మారిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో చోటుచేసుకున్న అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి అప్పగించాలని నిర్ణయించినట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆదివారం శాసనసభలో జరిగిన సుదీర్ఘ చర్చ అనంతరం ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ప్రణాళిక, డిజైన్, నిర్మాణంలో భారీ లోపాలు ఉన్నాయని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) గుర్తించిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. దీనికి తోడు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) సమర్పించిన నివేదికలు కూడా గత ప్రభుత్వ తప్పిదాలను, అనేక అవకతవకలను ఎత్తిచూపాయని ఆయన తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సైతం తన నివేదికలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కొన్ని ఏజెన్సీలను బాధ్యుల్ని చేసిందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని కమిషన్ స్పష్టం చేసినట్టు ఆయన పేర్కొన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ తన నివేదికను జులై 31న ప్రభుత్వానికి సమర్పించగా, ఆగస్టు 4న రాష్ట్ర కేబినెట్ దానిని ఆమోదించింది. ఆదివారం ఉదయం సభలో ఈ నివేదికను ప్రవేశపెట్టిన తర్వాత, అన్ని పార్టీల అభిప్రాయాలను స్వీకరించి, చివరకు ఈ కేసును సీబీఐకి అప్పగించడమే సరైన మార్గమని ప్రభుత్వం భావించిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. జస్టిస్ ఘోష్ కమిషన్, ఎన్‌డీఎస్ఏ, ఇతర నివేదికల ఆధారంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ఆదివారం అర్ధరాత్రి వరకు సుమారు 9 గంటల పాటు సుదీర్ఘంగా చర్చ సాగింది. ముఖ్యమంత్రి ప్రకటన అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

# వామ్మో ఇది విన్నారా ప్రజల సొమ్ము అంటే అంత తేలిక

**25 కేజీల బ్యాంకు బంగారం తాకట్టు పెట్టి క్రికెట్ బెట్టింగ్**
**మంచిర్యాల బ్యాంకు మేనేజర్, క్యాషియర్ నిర్వాకం!**
**మంచిర్యాల చెన్నూరు ఎస్‌బీఐలో ఘటన**
**ఖాతాదారులకు చెందిన 25 కిలోల బంగారం స్వాహా**
**బ్యాంకు మేనేజర్, క్యాషియర్, సిబ్బందే సూత్రధారులు**
**క్రికెట్ బెట్టింగ్ కోసం బంగారాన్ని వేరేచోట తాకట్టు పెట్టిన నిందితులు**
**మొత్తం 47 మందిపై కేసు నమోదు, 15 కిలోల బంగారం రికవరీ**
**బ్యాంకు ఆడిటింగ్‌లో వెలుగు చూసిన భారీ కుంభకోణం**

**మంచిర్యాల్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1**

కంచే చేను మేసిన చందంగా, ప్రజలు ఎంతో నమ్మకంతో దాచుకున్న బంగారానికే బ్యాంకు సిబ్బంది కన్నం వేశారు. ఖాతాదారుల నమ్మకాన్ని సొమ్ము చేసుకుని, వారి గోల్డ్ లోన్ ఖాతాల నుంచి ఏకంగా 25 కిలోల బంగారాన్ని దొంగిలించి, ఆ సొమ్ముతో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడిన ఘటన మంచిర్యాల జిల్లా చెన్నూరులో వెలుగుచూసింది. ఈ భారీ మోసంలో బ్యాంకు మేనేజర్, క్యాషియర్లే ప్రధాన సూత్రధారులు కావడం కలకలం రేపుతోంది.

చెన్నూరులోని భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ) బ్రాంచిలో ఈ కుంభకోణం జరిగింది. ఇక్కడ క్యాషియర్‌గా పనిచేస్తున్న నరిగె రవీందర్‌కు క్రికెట్ బెట్టింగ్ వ్యసనం ఉంది. ఈ బెట్టింగ్‌లలో సుమారు రూ. 40 లక్షలు పోగొట్టుకోవడంతో ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు అడ్డదారి తొక్కాడు. బ్యాంకు మేనేజర్ ఎన్నపురెడ్డి మనోహర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి లక్కాకుల సందీప్‌తో కలిసి ఖాతాదారుల బంగారాన్ని కొట్టేయడానికి పథకం రచించాడు.




గతేడాది అక్టోబర్ నుంచి వీరు తమ ప్రణాళికను అమలు చేశారు. బ్యాంకులోని 402 మంది ఖాతాదారుల గోల్డ్ లోన్ ప్యాకెట్ల నుంచి కొద్దికొద్దిగా 25.17 కిలోల బంగారాన్ని బయటకు తీశారు. ఈ బంగారాన్ని కొన్ని ప్రైవేట్ గోల్డ్ లోన్ సంస్థల్లో పనిచేస్తున్న ధీరజ్, రాజశేఖర్, కిషన్‌లకు అప్పగించారు. వారు ఆ బంగారాన్ని తమ సంస్థల్లో తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్నారు. వచ్చిన డబ్బులోంచి కమీషన్ ఉంచుకుని మిగిలిన మొత్తాన్ని రవీందర్ ఖాతాకు బదిలీ చేసేవారు. ఈ డబ్బును రవీందర్ ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కోసం ఉపయోగించినట్లు, ఈ సొమ్మంతా విదేశాలకు మళ్లినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

ఇటీవల బ్యాంకులో జరిగిన ఆడిటింగ్ అధికారుల తనిఖీల్లో ఈ భారీ గోల్డ్ లోన్ స్కామ్ బట్టబయలైంది. అనుమానాస్పద లావాదేవీలను గుర్తించిన అధికారులు, వెంటనే బ్యాంకు రీజినల్ మేనేజర్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన చెన్నూరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు క్యాషియర్ రవీందర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా మొత్తం స్కామ్ గుట్టు రట్టయింది.

కేసుకు సంబంధించిన వివరాలను రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా మీడియాకు వెల్లడించారు. బ్యాంకు మేనేజర్, క్యాషియర్‌తో పాటు ప్రైవేట్ ఫైనాన్స్ ఉద్యోగులు, బినామీలతో కలిపి మొత్తం 47 మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితుల నుంచి ఇప్పటివరకు 15.23 కిలోల బంగారం, రూ. 1.61 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామని, దర్యాప్తు కొనసాగుతోందని ఆయన వివరించారు.

# నువ్వు నల్లగా ఉన్నవ్ ఈ క్రీమ్ తెల్లగా చేస్తుంది అంటూ భార్య ఒంటిపై యాసిడ్ పోసి నిప్పంటించిన భర్త

**హైదరాబాద్ నివాస్ న్యూస్**



సెప్టెంబర్1 నువ్వు నల్లగా ఉన్నవ్.. ఈ క్రీమ్ తెల్లగా చేస్తుంది. అంటూ భార్య శరీరంపై యాసిడ్ పోశాడు భర్త. ఆ తర్వాత మండుతున్న అగరుబత్తీలతో శరీరంపై కాల్చడం ప్రారంభించాడు.

దీంతో అప్పటికే వేసిన యాసిడ్ కారణంగా మంటలు వేగంగా వ్యాపించి వివాహిత మంటల్లో కాలిపోయింది. కాసేపటికే చనిపోయింది. 2017 జూన్ 24 రాత్రి జరిగిన ఈ ఘటన ఇప్పటికీ ఉదయ్‌పూర్ ప్రజలను కలవరపెడుతుంది. కాగా ఈ కేసును విచారించిన మావ్లీ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. భార్య లక్ష్మిని హత్య చేసిన కిషన్ లాల్‌కు మరణశిక్ష విధించింది.

ఘటన జరిగిన రోజు రాత్రి నిందితుడు భార్య ఒంటిపై ఓ కెమికల్ రాశాడు. ఈ మందు తెల్లగా మారుస్తుందని నమ్మించాడు. కానీ అది యాసిడ్ వాసన వస్తుందని పసిగట్టేలోపే.. ఆమె పొట్టపై మండుతున్న ధూపం వేసి, మిగిలిన మందు కూడా పోశాడు. దీంతో లక్ష్మి మంటల్లో చిక్కుకుని ప్రాణాలు విడిచింది. ఈ కేసులో మొత్తం 14 మంది సాక్ష్యం చెప్పగా.. నిందితుడికి వ్యతిరేకంగా 36 డాక్యుమెంట్లతో కూడిన ఆధారాలను సమర్పించాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్ దినేష్ చంద్ర పాలివాల్. ఇరుపక్షాల వాదనలు విన్న ప్రిసైడింగ్ అధికారి జస్టిస్ రాహుల్ చౌదరి కఠిన స్వరంతో తీర్పు వెలువరించారు. 'ఈ నేరం కేవలం మహిళ హత్య కాదు, ఆత్మను ఛిన్నాభిన్నం చేసే నేరం. అలాంటి వ్యక్తికి పునరావాసం కల్పించడం సాధ్యం కాదు కాబట్టి మరణశిక్ష విధిస్తున్నాం' అని తెలిపారు.

# ఉదయం నుండే యూరియా కోసం బారులు తీరిన రైతులు





మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద భారీ క్యూలైన్లో వేచి చూస్తున్న రైతులు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు యూరియా ఇవ్వాలంటూ రైతుల ఆందోళన.


# సి.పి.ఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలి

టీజీఈజేఏసీ.తెలంగాణ ఉద్యోగ ఐక్య కార్యాచరణ కమిటీ.డిమాండ్




నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈ రోజు 4 గంటలకు,ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకుని నిరసన ప్రదర్శనను నిర్వహించాము.ఇందులో భాగస్వామ్య సంఘాల నాయకులు వెంకటస్వామి హైమావతి రెడ్డప్ప తదితరులు మాట్లాడుతూ, నూతన పెన్షన్ విధానం సిపిఎస్.ను, 1-1-2004 నుండి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, మరియు1-9-2004 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేయడం జరిగింది. ఉద్యోగ ఉపాధ్యాయులకు శాపంగా మారిన ఈ కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానమైన ఓ పి ఎస్.ను పునరుద్దించాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ పథకంలో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా ఉద్యోగి పదవి విరమణ చేసిన తర్వాత అతని చివరి నెల వేతనంలో 50% పెన్షన్ గా పొందవచ్చు. కానీ సిపిఎస్ లో ఆ గ్యారెంటీ లేదు. గత పథకంలో ప్రభుత్వానిదే బాధ్యత. ఎన్ టి ఎస్.-సి పి ఎస్.- పథకంలో మాత్రం ప్రభుత్వ ప్రమేయం శూన్యం. పి ఎఫ్ ఆర్ డి ఏ చట్టం ప్రకారం ఇది పూర్తిగా మార్కెట్ పై ఆధారపడి ఉంటుంది. ఆ మార్కెట్ వ్యవహారాల ఆధారంగా ఉండే ఈ పద్ధతిలో ఉద్యోగి రిటైర్ అయ్యే నాటికి పెన్షన్ వస్తుందా? వస్తే ఎంత వస్తుంది? అన్నది షేర్ మార్కెట్ నిర్ణయిస్తుంది. పాత పెన్షన్ విధానంలో ఉద్యోగుల సంక్షేమానికి భద్రతకు ఎంతో కొంత అవకాశం ఉంది. కానీ కొత్త విధానంలో ఆ ప్రసక్తే లేదు. అయితే ఈ పథకం మాత్రం పెట్టుబడిదారుల సంక్షేమానికి పెద్ద పీట వేయడం కనిపిస్తుంది. సిపిఎస్ వల్ల ఉద్యోగి భవితవ్యం గల్లంతవడమే కాదు ,అదనపు ఆర్థిక భారంతో జేబుకు చిల్లు పడుతుంది. నూతన పెన్షన్ విధానంలో రిటైర్ అయిన ఉద్యోగి ఖాతా నుండి ఉపసంహరించుకున్న 60 శాతం సొమ్ము గ్రాటివిటీ, కముటేషన్ మిగిలిన 40%తో యానుటీలను కొనుగోలు చేస్తే వాటిపై వచ్చే వడ్డీనే పెన్షన్ గా నిర్ణయిస్తారు. ఇది ఒక మోసపూరితమైన విధానం. దీని రద్దు కొరకై ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు సంఘటితమై పోరాల్సినటువంటి సమయం ఆసన్నమైనది తెలియజేశారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని ఏ ఓ కి టీజీఈజేఏసీ తన డిమాండ్ల వినతిపత్రాన్ని అందించింది. ఈ నీరసన కార్యక్రమంలో బాలాజీ, సూర్యచంద్ర, వెంకటప్ప, రాఘవేంద్ర చారి, రాజేష్, గోవిందు, రవికుమార్, వెంకటనాయక్, పరంధాములు, అశోక్, మౌనిక, చైతన్య, స్వామి,పరందాములు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు కూడా పాల్గొన్నారు.

# వరద పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1

వరద సహాయక చర్యలను అధికారులు పకడ్బందీగా అందించాలి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం భారీ వర్షాలు , వరద సహాయం పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, సీతక్క కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు వివేక్ వెంకట్ స్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,లి గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో భారీ వరదల కారణంగా దెబ్బతిన్న కాల్వలు, చెరువులు, కుంటల వివరాలు సేకరించాలని, వీటి మరమ్మత్తు , పునరుద్ధరణకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వరదల వల్ల మరమ్మతులకు గురైన పంచాయతీ రోడ్లు, రోడ్లు భవనాల శాఖ రోడ్లు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధుల క్రింద పునరుద్ధరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. విపత్

# శ్రమదానం చేసి మొక్కలు నాటిన ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్

వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమం



నివాస్ న్యూస్ చుంచుపల్లి

పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిరంజీవి విశ్వామిత్ర చౌహాన్ ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా డివైడర్ మధ్యలో టేకు మొక్కలు నాటారు విశ్వామిత్ర చౌహాన్ మొక్కలు నాటుతున్న దృశ్యం చూసి అటుగా వెళుతున్న మిత్రుడు కిషోర్ ప్రత్యేకంగా తన వాహనాన్ని ఆపి వచ్చి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనడం నిజంగా ఆనందదాయకం. మనం ప్రతిఒక్కరం మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడే ప్రయత్నంలో భాగస్వాములౌవుదాం.. భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని కానుకగా ఇద్దాం..

# రేపు హై కోర్టులో కేసీఆర్ ,హరీష్ రావ్ మధ్యంతర పిటిషన్లపై విచారణ



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1

రేపు చీఫ్ జస్టిస్ బెంచ్ లో లిస్ట్ అయ్యిన కేసీఆర్ , హరీష్ రావ్ పిటిషన్లు. సిబిఐకు ఇస్తామన్న ప్రభుత్వ నిర్ణయంపై రేపు హైకోర్టులో వాదనలు కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరిన కెసిఆర్, హరీష్ రావ్.

# ఎర్రవల్లి ఫామ్హౌస్లో కేసీఆర్ అత్యవసర సమావేశం!



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1

ఎర్రవల్లి ఫామ్హౌస్లో కేసీఆర్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. వి ఆర్ ఎస్ లో కవిత కామెంట్స్ దుమారం రేపుతున్న నేపథ్యంలో కేటీఆర్, ప్రశాంత్ రెడ్డి, ఇతర కీలక నేతలు కేసీఆర్ తో భేటీ అయ్యారు. కవిత వరుస వివాదాల నేపథ్యంలో కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. కవితపై వేటు వేస్ అవకాశం ఉంది.

# తెలుగు నేల గర్వించే నాయకుడు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1

తెలుగు రాష్ట్రాల ప్రగతి కారకుడు.. దేశం స్మరించే దార్శనికుడు.. యువతకు భవిష్యత్తు చూపిన మార్గదర్శి ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్ళిన ఆద్యుడు పేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు మన చంద్రబాబు నాయుడు.. తొలి సారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రజా సంకల్పమే శ్వాసగా, రాష్ట్ర ప్రగతినే లక్ష్యంగా పెట్టుకున్న విజనరీ నేతకు అభినందనలు.

# బోధనోపకరణాలతో విద్యాభ్యాసం సులభతరం : ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్





నివాస్ న్యూస్ దమ్మపేట

గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యాంశాలలోని బేసిక్స్ సులభంగా నేర్చుకునేందుకు వీలుగా బోధనా పద్ధతులకు అర్థమయ్యే రీతిలో విద్యార్థులకు తెలిసే విధంగా ఉపయోగపడటానికి టిఎల్ఎం మేళ ద్వారా ఉపాధ్యాయుల ప్రతిభకు దిక్సూచిగా పనిచేస్తాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు దమ్మపేట మండలం పార్కల్ గండి గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన టిఎల్ఎం మేళాను ఆయన ప్రారంభించారు. ఉపాధ్యాయులు వివిధ రకాల ఆకృతులతో తయారుచేసిన చిత్రాలను ఆయన పరిశీలించిన అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దమ్మపేట డివిజన్ పరిధిలోని 7 పే సెంటర్ స్కూల్స్, ఏపీఎస్, జిపిఎస్ మొత్తం 105 పాఠశాలలో పనిచేయుచున్న 147 మంది టీచర్లు వివిధ రకాల ఆకృతులతో తెలుగు, గణితం,ఇంగ్లీష్ సంబంధించిన 1325 చిత్రాలు విద్యార్థులకు బేసిక్స్ సులభమైన పద్ధతిలో అర్థం చేసుకునే విధంగా తయారు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు రూపొందించిన సృజనాత్మక బోధన అభ్యాస సామాగ్రి ఈ మేళా యందు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచిందని, విద్యార్థినీ విద్యార్థులు వివిధ అంశాలను నేర్చుకునే వీలుగా రూపొందించిన అభ్యాసన పద్ధతులు సులభమైన రీతిలో అర్థమయ్యేందుకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ఇలాంటి మేలాల ద్వారా ఉపాధ్యాయులలో దాగివున్న ప్రతిభా పాటవాలను వెలికితీయడమే కాకుండా నూతన అంశాలు విద్యార్థులకు తెలిసే విధంగా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు నెగ్గుకు రావాలంటే 2అధునాతనమైన ప్రతి అంశాలను క్షుణ్ణంగా నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రస్తుతం మూడు డివిజన్లలో ఇటువంటి మేళాలు నిర్వహించామని, మూడు డివిజన్లో ఉత్తమంగా ఎంపికైన సృజనాత్మక చిత్రాలను ఈ నెల 9వ తారీఖు నాడు ఐటీడీఏ లెవెల్లో టిఎల్ఎం మేల నిర్వహించి ఉత్తమమైన చిత్రాలను ఎంపిక చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకురాలు మణెమ్మ, ఏసీఎంవో రమేష్,ఏ టి డి వో చంద్రమోహన్,ఎంఈఓ లక్ష్మి, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్సీఆర్పి లు, పాఠశాల వార్డెన్ శంకర్ వివిధ పాఠశాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గత ఏడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి కేంద్రం నుంచి నిధులు రాకపోవడం పైన ఆరా తీసిన సీఎం.


మేడ్చల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ మను చౌదరి






మేడ్చల్ జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి

భారీ వర్షాలకు జరిగిన నష్టాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని అధికారులను ఆదేశించించిన ముఖ్యమంత్రి. భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.రాష్ట్రం లో చెరువుల పరిస్థితి పైన సమగ్ర అధ్యయనం చేయాలని సూచించారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కలెక్టర్లు నివేదిక సమర్పించాలని ఆదేశించారు.వర్షాలు,వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక పంపడంతోపాటు, గత సంవత్సరం ఏర్పాటు చేసిన ఎస్డి ఆర్ ఎఫ్ వరదల సమయంలో బాగా పనిచేసిందని, ఎన్డీ ఆర్ ఎఫ్ తో పని లేకుండా ఎస్డీఆర్ ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాలని తెలిపారు. రాష్ట్రం లో వర్షాల కారణంగా 1052 చోట్ల 1023 కిలోమీటర్ల మేర కు రోడ్లు దెబ్బతిన్నాయని సీఎం దృష్టి కి అధికారులు తేగా, రోడ్ల డ్యామేజ్ పైన సమగ్ర నివేదిక తయారు చేయాలని సూచించారు. హెచ్ఎం డీ ఏ పరిధిలో చెరువుల నోటిపై వెంటనే జరగాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వరదలలో చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల పరిహారం అందించాలని, చనిపోయిన జంతువుల కు కూడా పరిహారం ఇవ్వాలని సూచించారు.




కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందేనని, కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.అందరు కలెక్టర్లు,ఎస్పీ లు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, మరి కొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉన్నందున డిజాస్టర్ మేనేజ్మెంట్ పైన సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి కలెక్టర్ మను చౌదరి, మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి, మల్కాజిగిరి డిసిపి పద్మజ, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ మను చౌదరి. అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా సెప్టెంబర్,1 నివాస్ న్యూస్ ప్రతినిధి మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా. ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి లతో కలిసి కలెక్టరు (88) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం



ఉండకూడదని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు.

## జగన్ కు జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి ఫోన్ నో చెప్పిన వైసీపీ అధినేత

ఉపరాష్ట్రపతి ఎన్నికలు
మద్దతు కోరిన విపక్ష అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి
ఎన్డీయే నాయకులకు ముందే మాట ఇచ్చేశానన్న జగన్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్1

ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పరిణామాలు వేగవంతమయ్యాయి. ఇండియా కూటమి తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో ఉన్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు ఫోన్ చేశారు. ఈ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని ఆయన జగన్‌ను కోరారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అభ్యర్థనకు జగన్ సున్నితంగా బదులిచ్చారు. ఇండియా కూటమి తమ అభ్యర్థిని ప్రకటించకముందే ఎన్డీయే నాయకులు తనను సంప్రదించారని, వారికి మద్దతు ఇస్తామని మాట ఇచ్చామని జగన్ వివరించారు. ఈ కారణంగా ఇప్పుడు మీకు (సుదర్శన్ రెడ్డికి) మద్దతు ఇవ్వలేకపోతున్నామని స్పష్టం చేశారు. అయితే, న్యాయమూర్తిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి దేశానికి, ప్రజలకు అందించిన సేవలు ఎనలేనివని, ఆయనపై తనకు వ్యక్తిగతంగా అపారమైన గౌరవం ఉందని జగన్ పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో తన నిర్ణయాన్ని మరోవిధంగా భావించవద్దని జగన్ విజ్ఞప్తి చేశారు.

## తుర్కియే అధ్యక్షుడితో మోదీ షేక్ హ్యాండ్



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1

చైనా టియాన్జిన్లో జరిగిన SCO సమ్మిట్లో అరుదైన సన్నివేశం చోటుచేసుకుంది. ప్రధాని మోదీ తుర్కియే ప్రెసిడెంట్ ఎర్డోగన్ ను కలిశారు. వివిధ దేశాధ్యక్షులు గ్రూప్ ఫొటో దిగే సమయంలో ఈ ఇద్దరు నేతలు షేక్ హ్యాండ్ ఇచ్చుకున్నారు. కాగా ఆపరేషన్ సిందూర్ సమయంలో తుర్కియే పాకిస్థాన్కు బహిరంగంగానే సపోర్ట్ చేసింది. అంతేకాదు 350 డ్రోన్లు, ఆపరేటర్లను పాక్ ఆర్మీకి ఇచ్చి, మన దేశానికి వ్యతిరేకంగా పని చేసింది.

## ప్రధాని మోదీని విందుకు ఆహ్వానించిన జిన్ పింగ్ దంపతులు

ప్రధాని మోదీకి సాదర స్వాగతం పలికిన చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ దంపతులు
టియాంజిన్‌లో జరుగుతున్న ఎస్సీవో సదస్సులో దేశాధినేతలకు విందు
విందుకు ముందు జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ కీలక భేటీ
సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతతలే లక్ష్యమని ఇరు నేతల స్పష్టీకరణ
పలువురు ప్రపంచ నేతలతోనూ ప్రధాని మోదీ వరుస సమావేశాలు


ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1

చైనా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఆ దేశ అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, ఆయన అర్ధాంగి పెంగ్ లియువాన్ సాదర స్వాగతం పలికారు. టియాంజిన్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) శిఖరాగ్ర సదస్సుకు హాజరైన దేశాధినేతల గౌరవార్థం ఏర్పాటు చేసిన అధికారిక విందుకు మోదీని వారు ఆదివారం ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మోదీ.. జిన్‌పింగ్ దంపతులతో కరచాలనం చేసి, వారితో కలిసి ఫొటోలకు ఫోజులిచ్చారు. అనంతరం ఇతర ప్రపంచ నేతలతో కలిసి గ్రూప్ ఫొటో సెషన్ లో పాల్గొన్నారు. ఈ విందుకు ముందు, ప్రధాని మోదీ, అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య కీలక ద్వైపాక్షిక సమావేశం జరిగింది. సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతలను కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని ఇరువురు నేతలు ఈ భేటీలో ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. పరస్పర గౌరవం, ఉమ్మడి ప్రయోజనాలు, సున్నితత్వాల ప్రాతిపదికన సహకారాన్ని కొనసాగించాలని పునరుద్ఘాటించారు. ఈ సమావేశం ఎంతో ఫలప్రదంగా జరిగిందని, భారత్–చైనా సంబంధాల్లో సానుకూల పురోగతిని సమీక్షించామని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. రెండు రోజుల ఎస్సీవో




సదస్సులో పాల్గొనేందుకు జపాన్ పర్యటన ముగించుకుని ప్రధాని మోదీ శనివారం చైనాలోని టియాంజిన్‌కు చేరుకున్నారు. తన పర్యటనలో భాగంగా, ఆయన చైనా పొలిట్‌బ్యూరో స్టాండింగ్ కమిటీ సభ్యుడు కాయ్ చీతో భేటీ అయి ఆర్థిక, రాజకీయ, ప్రజా సంబంధాలపై చర్చించారు. అలాగే, సదస్సు వేదికగా మయన్మార్, నేపాల్, మాల్దీవుల అధినేతలతోనూ ఆయన విడివిడిగా సమావేశమయ్యారు. షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) 2001లో ఏర్పాటైన ఒక శాశ్వత అంతర్జాతీయ సంస్థ. ప్రస్తుతం ఇందులో చైనా, రష్యా, భారత్‌తో పాటు మొత్తం 10 సభ్య దేశాలు ఉన్నాయి.

## ఉగ్రవాదం, వేర్పాటువాదం సవాళ్లుగా మారాయి: మోదీ




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1

ఉగ్రవాదం శాంతికి ముప్పుగా పరిణమించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తియాన్‌జిన్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడారు. "ఉగ్రవాద సమస్యలతో భారత్ 4 దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతోంది. ఉగ్రవాదం, వేర్పాటువాదం సవాళ్లుగా మారాయి. ఎస్‌సీవో సభ్యులుగా భారత్ కీలక భూమిక పోషిస్తోంది. భారత్ అభివృద్ధిలో ఎస్‌సీవో దేశాలు భాగస్వామ్యం కావాలని ఆహ్వానిస్తున్నా. సభ్య దేశాలన్నీ సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. మనమంతా ఏకతాటిపైకి వచ్చి సంస్కరణలు ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది" అని తెలిపారు.

## చంద్రబాబు సీఎంగా 30 ఏళ్ల క్రితం చేపట్టిన బాధ్యతలు ఒక మైలురాయి కంటే ఎక్కువ మంత్రి నారా లోకేష్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1

హైటెక్ సిటీ నుంచి క్వాంటం వరకూ సీఎంగా ఆయన ప్రయాణం ఒక సజీవ వారసత్వం. బయోటెక్ ఆకాంక్షల నుంచి డేటా ఆధారిత ఆర్థిక వ్యవస్థల వరకు పురోగతే ప్రత్యక్ష సాక్ష్యం. సీఎంగా తొలిసారి ప్రమాణం చేసి 3 దశాబ్దాలు పూర్తి చేసుకున్న నాన్నకు శుభాకాంక్షలు. ఇంట్లో 'నాన్న', పనిలో 'బాస్' అని పిలుచుకునే అదృష్టం నాకు లభించింది మంత్రి నారా లోకేష్

## 30 ఏళ్ల క్రితం ఇదే రోజు తొలిసారి సీఎంగా చంద్రబాబు ప్రమాణం చేశారు.

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1 తెలుగు ప్రజల తలరాతలను మార్చిన అద్భుత ఘట్టమిది. తెలుగు జాతి ఖ్యాతి దశదిశలా వ్యాప్తికి కారణభూతమైన మహత్తర సన్నివేశం. నాయకుడంటే ముందుండి నడిపించే వాడని నిరూపించిన సందర్భం. ఐటీ విప్లవం తెచ్చినా, విద్యుత్ సంస్కరణలు చేసినా ప్రజల కోసమే. పాలన అంటే పెత్తనం కాదు. పోషణ అని చెప్పిన దార్శనికుడు. 30 ఏళ్లుగా ఆయన అడుగులో అడుగు వేస్తూ ఆయన మార్గాన్ని ఆచరిస్తున్నా 70 ఏళ్లు దాటినా. చంద్రబాబు ఆలోచనలు నిత్య నూతనం మంత్రి పయ్యావుల కేశవ్



## రాజంపేట నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటన.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1

పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న చంద్రబాబు. పేదలకు పెన్షన్లు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అంటూ లబ్దిదారులను అడిగి తెలుసుకున్న సీఎం. రాష్ట్ర వ్యాప్తంగా 63,61,380 మంది లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ. పెన్షన్ల పంపిణీ కోసం రూ.2,746.52 కోట్లు విడుదల. కొత్తగా 7,872 మందికి స్పౌజ్ పెన్షన్ల మంజూరు. స్పౌజ్ పెన్షన్ల కోసం అదనంగా రూ 3.15 కోట్లు విడుదల.

## చంద్రబాబు సీఎంగా తొలిసారి బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1

అభివృద్ధిపై మీ అంకితభావం భవిష్యత్తు తరాలకు మార్గదర్శిగా నిలుస్తుంది రాష్ట్రాన్ని సమగ్రంగా తీర్చిదిద్దాలన్న మీ దూరదృష్టి భావితరాలకు స్ఫూర్తి. భవిష్యత్తులోనూ మీరు మరిన్ని విజయాలను సాధించాలని కోరుకుంటున్నా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

## సుప్రీంకోర్టు చారిత్రాత్మక నిర్ణయం

పదోన్నతికి సంబంధించిన సమాచారం
పదోన్నతిలో టెట్ తప్పనిసరి
టెట్ ఉత్తీర్ణులైన ఉపాధ్యాయులు మాత్రమే పదోన్నతి పొందగలరు




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1

పదోన్నతిలో టెట్ తప్పనిసరి, టెట్ లేకుండా పదోన్నతి లేదు.. సుప్రీంకోర్టు. అయితే, పదోన్నతులు పొంది, 5 సంవత్సరాల సర్వీస్ మాత్రమే మిగిలి ఉన్నవారు మినహాయింపు పొందిన వారికి మరియు ఇతరులు 2 సంవత్సరాలలో టెట్ ఉత్తీర్ణులు కావాలి.

టెట్ పరీక్ష రాయడానికి ఇష్టపడని వారు తమ ఉద్యోగాలను వదులుకోవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది.

## ఘోర విసాదం

తూర్పు గోదావరి జిల్లా నరసాపురం మండలం
తూర్పు తాళ్ళ గ్రామం లో ఘోర విసాదం

తూర్పుగోదావరి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1

వినాయక ఊరేగింపు లో ట్రాక్టర్ డ్రైవర్ నీళ్ళు తాగటానికి ట్రాక్టర్ ను నిలబెట్టి వెళ్లగా ఒక పిల్లగాడు గేర్ మార్చాడు. ట్రాక్టర్ ఊరేగింపు లో డాన్స్ చేస్తున్న వారిపై దూసుకెళ్ళింది.నలుగురు స్పాట్ లో చనిపోయారు. మృతులు సూర్యనారాయణ, మూర్తి, దినేష్, మురళి



## బి ఆర్ ఎస్ నుంచి కవిత ఔట్.. హరీష్కు మద్దతు!

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1 ఎమ్మెల్సీ కవితకు బీఆర్ఎస్ బిగ్ షాక్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. హరీష్ రావు, సంతోష్ రావులపై కవిత సంచలన ఆరోపణలు చేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు కవితను అన్ ఫాలో కొడుతున్నారు. బి.ఆర్.ఎస్ గ్రూప్ నుంచి కవిత పి ఆర్ ఓ.ను తొలగించారు. మరోవైపు హరీష్ రావుకు మద్దతుగా బి ఆర్ ఎస్ అధికార ట్విట్టర్లో పోస్టులు పెడుతున్నారు.



## కఠిన పరిస్థితుల్లోనూ భారత్, రష్యా కలిసి నడిచాయిమోదీ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1**

రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "ఇరుదేశాల మధ్య బంధాలు మరింత బలోపేతమవుతున్నాయి. అనేక సవాళ్లను మనం అధిగమించాం. కఠిన పరిస్థితుల్లోనూ భారత్, రష్యా కలిసి నడిచాయి. మన సహకారం ఇరు దేశాల ప్రజలకే కాదు.. ప్రపంచ శాంతి, స్థిరత్వానికి దోహదం చేస్తుంది. ఉక్రెయిన్ యుద్ధం గురించి తరచూ చర్చిస్తూనే ఉన్నాం. ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకాలని మానవాళి కోరుతోంది. యుద్ధం విషయంలో ఇరు దేశాలు నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తాయని ఆశిస్తున్నాం" అని మోదీ తెలిపారు.

## ఆ వాహనాలకు పన్ను చెల్లించక్కర్లేదు సుప్రీంకోర్టు



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1**

ఏపీ మోటార్ వెహికల్ ట్యాక్సేషన్ చట్టం–1963 కింద మోటారు వాహనాల పన్నుపై సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. పబ్లిక్ రహదారుల్లో వాహనం నడపకుండా.. ప్రైవేట్ స్థలాలకు పరిమితమైతే సదరు వాహనాలకు పన్ను చెల్లించనక్కర్లేదని పేర్కొంది. ఏపీలోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. ఇప్పటి వరకు కట్టిన రూ. 22,71,700 పన్నును ఆ సంస్థకు తిరిగి చెల్లించాలని ఆదేశించింది.

## 185 ఏళ్ల పోస్టు బాక్స్ కు ఈ రోజు (సెప్టెంబర్ 1) నుంచి తాళం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1**

భారత తపాలా శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. 185 ఏళ్ల చరిత్ర కలిగిన పోస్టు బాక్స్ లను ఈ రోజు అనగా సెప్టెంబర్ 1 నుంచి పూర్తిగా నిలిపివేయనుంది.

ఇకపై లేఖలు, రిజిస్టర్ పోస్టులు, శుభాకాంక్షలు అన్నీ స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా గమ్యస్థానానికి చేరతాయి. తపాలా కార్యాలయాలు మాత్రం యథావిధిగా కొనసాగుతాయి. ఈ రోజుల్లో వాట్సాప్, ఇమెయిల్ వంటి సాంకేతికత కారణంగా పోస్టు బాక్స్ వినియోగం తగ్గిపోయింది.

## అన్నమయ్య వైసీపీ ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు సవాల్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1**

సిద్ధం. సిద్ధం.. అని వైసీపీ నేతలు ఎగిరిపడ్డారు: సీఎం చంద్రబాబు అసెంబ్లీకి వచ్చేందుకు, అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?: చంద్రబాబు పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు మేం సిద్ధం?: చంద్రబాబు వివేకా హత్య, కోడికత్తి డ్రామా, గులకరాయి నాటకాలపై చర్చకు మేం సిద్ధం? రక్తం పారించిన రాయలసీమలో నీళ్లు పారించే సత్తా ఎన్డీఏకు ఉంది మహిళలపై అఘాయిత్యాలు చేస్తే అదే వారికి చివరి రోజు: చంద్రబాబు

## గణేష్ నిమజ్జన కార్యక్రమాల్లో ప్రమాదాలపై సిఎం చంద్రబాబు విచారం

### వేరు వేరు ప్రమాదాల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్న సిఎం



**అమరావతి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1**

అమరావతి రాష్ట్రంలో పలుచోట్ల గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాల్లో జరిగిన ప్రమాదాలపై సిఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. ఆయా ఘటనల్లో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. వెస్ట్ గోదావరి జిల్లా తూర్పుతాళ్ళ గ్రామంలో గణేష్ నిమజ్జనంలో అపశ్రుతి జరిగింది. గణేష్ విగ్రహ ఊరేగింపులో ట్రాక్టర్ దూసుకుపోయిన ఘటనలో నలుగురు మృతి ప్రాణాలు కోల్పోగా పలువురు గాయాల పాలయ్యారు. ఎంతో సంతోషంగా వేడుక జరుపుకుంటున్న వారు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడంపై సిఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. అదే విధంగా అల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరు చింతలవీధి జంక్షన్ లో వినాయక నిమజ్జన కార్యక్రమంలో ప్రమాదంలో మరో ఇద్దరు మృతిపైనా ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మరో ఆరుగురు గాయపడినట్లు అధికారులు వివరించారు. వారికి అందుతున్న వైద్య సాయంపై సిఎం ఆరా తీశారు. నిర్లక్ష్యంతో ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలకు సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## సుమిత్ర ఇంటికి వెళ్లి పెన్షన్ ఇచ్చిన ఏపీ సీఎం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1**

రాజంపేట నియోజకవర్గం, బోయనపల్లిలో యడవల్లి సుమిత్రమ్మ ఇంటికి వెళ్ళిన ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛను అందించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో దోభీ ఘాట్‌ను సీఎం పరిశీలించి, రజకులతో మాట్లాడి కష్ట నష్టాలు తెలుసుకున్నారు.

## సి.బి.ఐ పెండింగ్ కేసులు ఎన్నంటే

**కేంద్ర దర్యాప్తు సంస్థ( సిబిఐ) పరిధిలో ఉన్న 7,072 అవినీతి కేసుల విచారణ పలు కోర్టుల్లో పెండింగ్లో ఉందని కేంద్ర నిఘా కమిషన్(సీవీసీ) వార్షిక నివేదిక వెల్లడించింది.**




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1**

దీనిలో 379 కేసులు 20 ఏళ్లకు పైగా పెండింగ్లో ఉండటం గమనార్హం. విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం.. గతేడాది డిసెంబరు 31 నాటికి 1,506 కేసులు మూడేళ్లలోపు పెండింగ్లో ఉన్నాయి. ఇది ఎంతగానో ఆందోళన కలిగించే విషయమని పేర్కొంది.

## రూ.3 కోట్లతో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రతిపాదనలు

విజయవాడ : నివాస్ న్యూస్ ప్రతినిధి గ్రంథాలయాల అభివృద్ధికి రూ.3 కోట్లతో ప్రతిపాదనలపై చర్చించినట్లు రాష్ట్ర లైబ్రరీ ప్రణాళిక కమిటీ (ఎస్ఎల్‌పిసి) తెలిపింది. కోల్‌కతాలోని రాజా రావెమ్మోహన్‌రారు లైబ్రరీ ఫౌండేషన్ (ఆర్ఆర్ఆర్ఎల్ఎఫ్) డైరెక్టర్ జనరల్ ఆధ్వర్యంలో ఆమోదించిన రాష్ట్ర లైబ్రరీ ప్రణాళిక కమిటీ (ఎస్ఎల్‌పిసి) సమావేశం సోమవారం జరిగింది. ఫౌండేషన్ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2025–26 ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన రూ.3 కోట్ల నిధుల వినియోగంపై సమావేశంలో చర్చించారు. ఎపి రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు గ్రంథాలయాలను ఆధునీకరించాలని నిర్ణయించారు. రాజమండ్రి, గుంటూరు, కర్నూలు, విశాఖపట్నంలోని ప్రాంతీయ గ్రంథాలయాలు, రాష్ట్రవ్యాప్తంగా 50 గ్రేడ్–1, గ్రేడ్–2 గ్రంథాలయాల ఆధునీకరణకు ప్రతిపాదనలు తయారు చేశారు.

## వారికి.. సీఎం వార్నింగ్



రాయచోటి, **నివాస్ న్యూస్ ప్రతినిధి** సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే ముందు పది సార్లు ఆలోచించాలని నెటిజన్లకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సోషల్ మీడియా వేదికగా మహిళల ఆత్మగౌరవం దెబ్బ తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నెటిజన్లకు సీఎం చంద్రబాబు నాయుడు వార్నింగ్ ఇచ్చారు. అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా బోయనపల్లిలో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన అనంతరం మనకు అనేక కష్టాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఆ క్రమంలో 2014 –19 మధ్య దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధిని ఆంధ్రప్రదేశ్‌లో చేసి చూపించామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న మామిడి రైతులను తాము ఆదుకున్నామని చెప్పారు. అయితే మామిడి రైతులకు మద్దతు ధర లేదంటూ మామిడి కాయలను రహదారులపై పోసి వైసీపీ డ్రామాలు ఆడిందని మండిపడ్డారు. గంగానది నుంచి కావేరి వరకు నదుల అనుసంధానం జరగాలని ఆయన ఆకాంక్షించారు. వంశధార నుంచి గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ప్రజలు ఆశీర్వదిస్తే చాలు.. కొండలనైనా పిండి చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఒంటిమిట్టను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) దత్తత తీసుకుని అనేక కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు. తమ దృష్టిలో రాజకీయాలు వేరు.. అభివృద్ధి వేరని సీఎం చంద్రబాబు క్లియర్ కట్‌గా స్పష్టత ఇచ్చారు.

## సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలి..



హైదరాబాద్, **నివాస్ న్యూస్ ప్రతినిధి** రాజకీయంగా భిన్నాభిప్రాయాలను పక్కన పెట్టి తెలుగు వాడైన ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కోరారు. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి పరిచయ కార్యక్రమం ఈ రోజు తాజ్ కృష్ణ హొటల్ లో జరిగింది. అనంతరం మీడియాతో సీఎం మాట్లాడుతూ ఇండియా కూటమి ఆలోచనను సుదర్శన్ రెడ్డి గౌరవించారని చెప్పారు. ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నిక కు అంత్యంత ప్రాధాన్యత ఉందని, రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఎజెండాతో ఎన్డీయే అభ్యర్థిని పెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బరిలోకి దింపినట్లు చెప్పారు. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చునని, సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మాజీ సీఎం కేసీఆర్, జగన్, ఎంఐఎం అధ్యక్షుడు అక్బరుద్దీన్ ఒవైసీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## అణుబాంబు కాదు.. హైడ్రోజన్ బాంబే చూస్తారు : రాహుల్



పాట్నా **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఓట్ల దొంగతనం ద్వారానే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నారు. బీహార్ ప్రజలు తమ ఓటు హక్కును కాపాడుకోవడానికి అప్రమత్తంగా ఉండాలని లేకుంటే.. మోడీ, అమిత్‌షాలు మిమ్మల్ని ముంచేస్తారని ఖర్గే హితవు పలికారు. నేడు ఆయన ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రధాని మోడీకి దొంగతనం చేసే అలవాటు ఉంది. ఆయన ఓట్లను, డబ్బును దొంగిలిస్తారు. అలాగే దేశంలోని బ్యాంకులను దోచుకున్న తర్వాత భారత్ నుంచి పారిపోయిన వారిని వారు జాగ్రత్తగా చూసుకుంటారు' అని ఆయన అన్నారు.ప్రధాని మోడీ జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీతో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారు. మీరు అప్రమత్తంగా ఉండండి. మీరు అప్రమత్తంగా లేకపోతే.. మోడీ, అమిత్ షాలు మిమ్మల్ని ముంచేస్తారు అని ఖర్గే అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బాబాసాహెబ్ అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మాగాంధీలు దేశానికి ఓటు హక్కుని తెచ్చారు. మనం ఆ హక్కును కోల్పోకూడదు. దీనికోసం మనం తీవ్రంగా పోరాడాలి. మన ఓటు హక్కులకు ఉన్న ముప్పును తొలగించాలి అని ఖర్గే అన్నారు.

కాగా, ఈ సభలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. 'ఓటర్ చోరీ చేసే మోడీ కేవలం భారత్‌కే పరిమితం కాలేదు. ఆయన బీజింగ్‌కు కూడా చేరుకున్నారు. కానీ చైనాలో, అమెరికాలో కానీ.. మోడీని ఓటు దొంగ అని.. సింహాసనాన్ని వదిలేయండి అనే అక్కడి ప్రజలు అంటున్నారు అని రాహుల్ అన్నారు. బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియపై తాను హైడ్రోజన్ బాంబు పేల్చబోతున్నట్లు హెచ్చరించారు. 'నేను వారిని (బిజెపి నేతలను) హెచ్చరిస్తున్నాను. వారు నేను చెప్పబోయేది బాగా వినడం మంచిది. ఇప్పటిదాకా మీరు ఓట్ చోరీపై అణుబాంబునే చూశారు. ఇకపై హైడ్రోజన్ బాంబును చూస్తారు' అని అన్నారు. మహాత్మాగాంధీని హత్య చేసిన శక్తులే ఇప్పుడు రాజ్యాంగాన్ని హత్య చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఏం జరిగినా.. రాజ్యాంగాన్ని హత్య చేయడానికి అనుమతించము. బీహార్ ఒక విప్లవాత్మక రాష్ట్రం. ఇది దేశం మొత్తానికే ఒక సందేశాన్ని పంపింది. మేము ఓటు దొంగతనం జరగనివ్వము అని రాహుల్ అన్నారు.

## నిర్లక్ష్యం వీడి నిధులు విడుదల చేయండి : బుడమేరు ముంపు బాధితుల ఐక్యవేదిక



విజయవాడ :**నివాస్ న్యూస్ ప్రతినిధి** : బుడమేరు వరద ముంపు నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలని, పదివేల కోట్ల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం విజయవాడలోని కలెక్టరేట్ వద్ద బుడమేరు ముంపు బాధితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆందోళన ధర్నా నిర్వహించారు. పలు కాలనీలు, అపార్ట్మెంట్లు, వ్యాపార, వాణిజ్య సంఘాలు, పౌర, ప్రజాసంఘాల నేతలు, ప్రతినిధులు ఆందోళన చేశారు. ప్లకార్డులతో నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించాలని నినాదాలు చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని నినదించారు. ఆందోళన అనంతరం కలెక్టర్ శ్రీ లక్ష్మీషా కి పలు కాలనీలు, సంఘాల తరపున వందలాది సంతకాలతో కూడిన వినతి పత్రాలను సమర్పించారు. సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ధర్నా సందర్భంగా ఎపి పట్టణ పౌర సమాఖ్య కన్వీనర్ సిహెచ్.బాబురావు, ఐక్యవేదిక కన్వీనర్ ఎంవి.ఆంజనేయులు, కార్పొరేటర్ బోయి సత్యబాబు, తదితరులు మాట్లాడుతూ . కూటమి ప్రభుత్వం బుడమేరు వరదల సందర్భంగా హడావిడి చేసింది కానీ శాశ్వత చర్యలను విస్మరించిందని విమర్శించారు. వికసిత భారత్, స్వర్ణ ఆంధ్ర, 2047 ప్రణాళికలు అంటూ ఊదరగొడుతున్న పాలకులు బుడమేరు ముంపు నివారణ ను నిర్లక్ష్యం చేయటం తగదు అని అన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా, విజయవాడలోని లక్షలాది మందిని ముంచెత్తుతున్న బుడమేరు వరద నివారణపై అలక్ష్యం వీడాలన్నారు. 80 వేల కోట్ల రూపాయలతో బనకచర్ల ప్రాజెక్టు చేపడతామని పదే పదే ప్రకటిస్తున్న పాలకులు, లక్షలాది మందిని రక్షించే బుడమేరు ముంపు నివారణ ప్రాజెక్టును ఎందుకు చేపట్టరు ? అని ప్రశ్నించారు. మళ్లీ వరద వస్తే విజయవాడ, ఉమ్మడి కృష్ణాజిల్లా మునగాల్సిందేనా ? ప్రజల ప్రాణాలు, ఆస్తులతో చెలగాటమాడటం కూటమి ప్రభుత్వానికి తగునా ? అని అడిగారు. 1964 నుండి మిత్ర కమిటీ మొదలు ఇప్పటివరకు నిపుణుల కమిటీలు ముంపు నివారణకు ఎన్నో చర్యలు సూచించినా ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోవు ? అని ప్రశ్నించారు.